




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం 30 జూన్ 2025 పేజీలు 9


### జిల్లా అభివృద్ధి ..

## మాటలకే పరిమితం

- ఎవరు అధికారంలోకి వచ్చినా మారని వికారాబాద్
- రోడ్లు విస్తరణ చేయాలి
- రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలి
- వికారాబాద్కు ఔటర్ రింగ్ రోడ్డు విస్తరించాలి
- అనంతగిరిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి
- వికారాబాద్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో పిడిఎఫ్ సభ్యులు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (జూన్ 29)**: ఎవ్వరు అధికారంలోకి వచ్చినా వికారాబాద్ మాత్రం అభివృద్ధి చెందడం లేదని.. అభివృద్ధి మాటలకే పరిమితం అవుతుందని వికారాబాద్ డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ ఫోరం సబ్యులు పేర్కొన్నారు. ఆదివారం వికారాబాద్ సంకల్ప విద్యాపీఠం ఆడిటోరియంలో వికారాబాద్ జిల్లా అభివృద్ధి పై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వి.డి.డి.ఎఫ్.అధ్యక్షులు కే. శ్రీనివాస్ మాట్లాడుతూ... మన్నె గూడ వరకు ఏర్పాటు అవుతున్న రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) కు కనెక్ట్ చేస్తూ వికారాబాద్కు అవుటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మిగతా 3లో

### " ట్రబుల్ షూటర్ "

## రాకతో ట్రబుల్...!

- షాద్ నగర్కు "హరీష్" రాకతో గులాబీ తమ్ముళ్లలో లొల్లి
- తిమ్మాపూర్ వద్ద హరీష్ రావుకు స్వాగతం పలకడంతో యువ నాయకుడి గుస్సా
- గ్రూపులు చేస్తున్నారంటూ లొల్లి





షాద్ నగర్, మేజర్ న్యూస్ ( జూన్ 29): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ రాష్ట్ర సభ్యులు, లంబాడి హక్కుల పోరాట సమితి నేత రాంబల్ నాయక్ తండ్రి మరణించడంతో ఆయనను పరామర్శించడానికి ఆదివారం మాజీ మంత్రి హరీష్ రావు రాకతో గులాబీ దండు మధ్య వాగ్వివాదం చోటు చేసుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. మాజీ మంత్రి హరీష్ రావు రాకతో కొత్తూరు మండలం తిమ్మాపూర్ వద్ద మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్ నవీన్ కుమార్ రెడ్డి, మండల మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ తదితర పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. మిగతా 2లో

## రాష్ట్ర అభివృద్ధికి వ్యూహాత్మక విధానాలు కీలకం... సబితా రెడ్డి

- కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్లానింగ్ అనేది లేదు...?
- పార్టీలకతీతంగా అభివృద్ధికి పాలకులు భాగస్వాములు కావాలి? ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- ముఖ్యమంత్రికి ప్రజా సంక్షేమం కన్నా రాజకీయం ముఖ్యమా... ఎమ్మెల్యే ఘాటుగా ప్రశ్న...?



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 29): ఒక కాలనీ ప్రగతి శీలంగా ఎదగాలంటే తగిన ప్రణాళిక అవసరం, అదే తర హాలో రాష్ట్ర అభివృద్ధికి వ్యూహాత్మక విధానాలు కీలకమని మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మిగతా 2లో

## నాగారం డ్రైనేజీ నిర్మాణ పనులకు పూర్తి మద్దతు : ఎంపీ ఈటెల రాజేందర్

- ఎంపీ ఈటెలను కలిసిన 18 కాలనీల వాసులు
- నష్టపరిహారం, నాలాల కబ్జాల తొలగింపుపై వినతి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 29):** నాగారం పట్టణంలో వర్షాకాల ముంపు నివారణకు చేపట్టిన కోమటివానికుంట%-%చర్లపల్లి చెరువు మధ్య అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంపై మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ను 18 కాలనీల ప్రజలు కలిసి ఆదివారం జిల్లాలోని చక్రిపురం శ్రీకృష్ణ కన్వెన్షన్ వద్ద వినతిపత్రం అందించారు. మిగతా 3లో

# ఎమ్మెల్యే కసిరెడ్డి ప్రత్యేక చొరవతో కల్వకుర్తి సమగ్రాభివృద్ధి

## ఇర్విన్‌లో ఎమ్మెల్యే నిధులు రూ.3లక్షలతో రెండు హైమాస్ట్ లైట్లు ప్రారంభించిన దళపతిగౌడ్, కాంగ్రెస్ నాయకులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 29): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో వివక్షకు గురైన కల్వకుర్తి నియోజకవర్గం ప్రస్తుతం ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజాపాలనలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో అభి వృద్ధిపథంలో దూసు కు పోతున్నట్లు యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లి అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మారుమూల గ్రామంలో సమస్య ఉన్నట్లు తెలిపిన వెంటనే స్పందించి యుద్ధప్రాతిపధికన సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్న ఎమ్మెల్యేకు అన్నివర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో ప్రజా ప్రయోజనాన్ని కాంక్షించి ప్రధాన కూడళ్ళలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటుచేయించాలని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, ఇర్విన్ మాజీ సర్పంచ్ గాదెమోని యాదయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి విన్నపించిన వెంటనే ఇర్విన్‌లో రెండు హైమాస్ట్ ఏర్పాటుకు నియోజకవర్గ అభివృద్ధి నిధులు 3లక్షల రూపాయలు కేటాయించినట్లు దళపతిగౌడ్ తెలిపారు. ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో ఏర్పాటుచేసిన రెండు హైమాస్ట్ లైట్లను ఆదివారం ఇర్విన్ గ్రామ కాంగ్రెస్ కమిటి గౌరవాధ్యక్షులు బొడ్డు యాదయ్య, గ్రామకమిటి అధ్యక్షులు పాలకూర్ల శ్రీనివాస్‌గౌడ్, ఆలయకమిటి చైర్మన్ పగడాల వెంకటయ్య (ధర్మ), కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, బావండ్లపల్లి కోటయ్య, ఎర్కలి శివగౌడ్, గుండె వెంకటయ్యగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, గ్రామీణ వైద్యులు శ్రీశైలం, జంపుల అరుణ్ తదితరులతో కలిసి దళపతిగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థుల ఇబ్బందులు విన్నపించిన వెంటనే స్పందించి 3లక్షల రూపాయల నిధులతో రెండు హైమాస్ట్ లైట్లు ఏర్పాటుచేయించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి, సహకరించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గాదెమోని యాదయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని శ్రీనివాస్‌రెడ్డిలకు గ్రామస్థుల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు దళపతిగౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదలకు ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన

## - ఇందిరమ్మ రాజ్యంలో ఆనందం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు.





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:29): మండల పరిధిలోని రావిర్యాల గ్రామంలో ఆదివారము నాడు స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపనలు చేశారు. రాజు మాట్లాడుతూ నిరుపేదలు ఇళ్ల కొరకు ఎన్నో ఏళ్ల తరబడి వేచి చూసిన పేదలకు మన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని, అలాగే మన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ ల చోరువతో మండల పరిధిలోని అన్ని గ్రామాల లో నీ పేదలకు హారువులైన ప్రతిఒక్కరికీ ఇళ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే శంకర్ ఆదేశాల మేరకు ఈ రోజు ఈ గ్రామంలో ఇళ్లకు శంకుస్థాపనలు చేస్తున్నామని రాజు తెలిపారు. ఈ కార్యక్రమములో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ధి మా నీలాయ్య, మాజీ సర్పంచ్ శివకుమార్, అంతయ్య, శ్రీశైలం, నంచెరు రవి, చిన్నయ్య, తాజోధి న్, యాదయ్య, నాగేందర్ నాయక్. లబ్ధదారు లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్‌నేత రెడ్డి వెంకట్‌రెడ్డికి ఈ ఎన్నికలైనా కలిసొచ్చునో..!

- **2019 గ్రామపంచాయతి ఎన్నికల్లో నల్లజెర్వు సర్పంచ్ బరిలో కేవలం 5ఓట్లతో పరాభవం చవిచూసిన వెంకట్‌రెడ్డి సతీమణి రెడ్డి లక్ష్మి**
- **కరుడుగట్టిన కాంగ్రెస్‌వాదిగా మూడున్నర దశాబ్దాలుగా ప్రజాహితమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా : కాంగ్రెస్ సీనియర్ నేత రెడ్డి వెంకట్‌రెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 29): మూడున్నర దశాబ్ధాలుగా పట్టిన కాంగ్రెస్ జెండా వదల కుండ ముందుకు సాగు తున్న ఆ నాయకుడికి 2019 గ్రామపంచాయతి ఎన్నికల్లో సర్పంచ్ పదవి స్వల్ప ఓట్ల తేడాతో చేజారింది. నిజాన్ని నిర్మొహమాటంగా వ్యక్తపరుస్తూ పేదల పక్షపాతిగా వుంటున్న ఆయన 2025 స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ అనుకూలిస్తే తన అధృష్టాన్ని మరోమారు పరీక్షించుకోనున్నట్లు తెలిసింది. వివరాల్లోకి మాడ్గుల మండలం నల్లజెర్వు గ్రామపంచాయతిలో 2019 స్థానిక ఎన్నికల నాటికి 856 మంది ఓటర్లు ఉండగా అప్పట్లో ఆ గ్రామపంచాయతి జనరల్ మహిళకు రిజర్వ్ కాబడింది. ఈ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థినీగా ఇదే గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు రెడ్డి వెంకట్‌రెడ్డి తన సతీమణి రెడ్డి లక్ష్మిని బరిలో నిలుపడంతో మొత్తం 809 ఓట్లు పోల్ కాగా 9 ఓట్లు తిరస్కరణకు గురై ఒక ఓటు నోటాగా అధికారులు ధృవీకరించారు. పోలైన 809 ఓట్లలో అప్పట్లో వెంకట్‌రెడ్డి సతీమణి రెడ్డి లక్ష్మికి 402 ఓట్లు రాగా ప్రత్యర్థి అభ్యర్థినికి 407 ఓట్లు వచ్చాయి. ఇద్దరి మధ్య తేడా కేవలం 5ఓట్లు మాత్రమే కాగా నల్లజెర్వు గ్రామ ఓటర్లలో హైద్రాబాద్‌లో ఉపాధి నిమిత్తం హైద్రాబాద్‌లో నివాసాలు ఉంటున్న సుమారు 10మంది రెడ్డి వెంకట్‌రెడ్డికి మద్ధతుదారులు కొందరు అప్పట్లో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడం, మరికొందరు పోలింగ్ రోజున గ్రామానికి రాలేకపోవడం వల్ల గెలుపుకు దగ్గరగా చేరుకొని స్వల్ప ఓట్ల తేడాతో పరాభవానికి గురైనట్లు వెంకట్‌రెడ్డి మేజర్‌న్యూస్‌తో వాపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ధాల కాలంగా ఏ ఇతర పార్టీలోకి మారకుండ కాంగ్రెస్‌లోనే కొనసాగుతున్న తన కుటుంబం పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని కాపాడుకుంటూ పేదలకు అండగా ఉంటున్నట్లు తెలిపారు. నల్లజెర్వు సమగ్రాభివృద్ధిని కాంక్షించి ఈ దఫా గ్రామపంచాయతి ఎన్నికల్లో రిజర్వేషన్ అనుకూలిస్తే తాను సర్పంచ్ బరిలో ఉండనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏది ఏమైనా కరుడుగట్టిన కాంగ్రెస్‌వాదిగా గుర్తింపు పొందిన రెడ్డి వెంకట్‌రెడ్డికి ఈ గ్రామపంచాయతి ఎన్నికలైనా కలిసిరావాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షిస్తున్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి వ్యూహాత్మక విధానాలు కీలకం... సబితా రెడ్డి





***మొదటిపేజీ తరువాయి...*** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ గ్రీన్ రిచ్ కాలనీలో ఆదివారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పర్యటించారు. పలు కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు తక్షణమే పూర్తి చేసి కాలనీవాసులకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్లకు ఆమె సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఒక కాలనీ ప్రగతిశీలంగా ఎదగాలంటే తగిన ప్రణాళిక అవసరం. అదే తరహాలో రాష్ట్ర అభివృద్ధికీ వ్యూహాత్మక విధానాలు కీలకం అన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వానికి ప్లానింగ్ అనేది లేదని, ఇష్టం వచ్చినట్లు పరిపాలన సాగుతోందని ఘాటుగా విమర్శించారు. అలాగేఇందిరమ్మ ఇల్లు పథకం కాంగ్రెస్ కండువా కప్పుకున్న వారికే వర్తిస్తోంది అనడం సమంజం కాదన్నారు. అధికారులు అధికారికంగా పని చేయకుండా రాజకీయ నేతల మాట వింటేనే ఉండాల్సిన పరిస్థితి వచ్చిందనీ తెలిపారు. అధికారులను వేరేచేస్తున్న తీరును ఎలా సమర్థించగలం, అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కఠినంగా సూటిగా ప్రశ్నించారు. అనంతరం స్థానికులతో అల్పాహారంలో ఎమ్మెల్యే సబితా రెడ్డి. కాలనీవాసులందరు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. పలువురు మాట్లాడుతూ...మీ నాయకత్వం వల్లే మా కాలనీలో అభివృద్ధి పనులు సాధ్యమయ్యాయి. మీ కృషిని మేము ఎప్పటికీ మర్చిపోలేమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, కాలనీవాసులు అభిమానులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## " ట్రబుల్ షూటర్ "

# రాకతో ట్రబుల్...!

***మొదటిపేజీ తరువాయి...*** హరీష్ రావు రాకతో పార్టీ శ్రేణులు ఎంతో ఉత్సాహంతో ఆయనకు స్వాగతం పలికేందుకు తిమ్మాపూర్ చౌరస్తా వద్ద సాధారణ స్వాగతం లభించే విధంగా ఆయన వెంట కాన్వాయిగా తరలి వెళ్లేందుకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మే సత్యనారాయణ తదితర పార్టీ శ్రేణులు అక్కడికి వెళ్లారు. అక్కడనుండి నేరుగా కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేట సమీపంలో ఉన్న గిరిజన నాయకుడు రాంబల్ నాయక్ తండాకు తరలి వచ్చారు. అయితే హరీష్ రావు కార్యక్రమంలో పాల్గొని వెళ్లిన అనంతరం గులాబీ దండు తమ్ముళ్ల మధ్య వాగ్వివాదం చోటుచేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. కేశంపేట మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, కొత్తూరు సీనియర్ నాయకులు ఎమ్మెస్ సత్యనారాయణ మధ్య వాగ్వాదం చోటుచేసుకుందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. తిమ్మాపూర్ వద్ద హరీష్ రావును ఎందుకు ఆపి స్వాగతం పలకాల్సి వచ్చింది అన్న విషయంలో ఇరువురి నాయకుల మధ్య మాట పెరగడంతో కార్యకర్తలు అక్కడ అవాక్కైనట్టు సమాచారం. ఇక్కడ కార్యక్రమం ఉండగా అక్కడెందుకు స్వాగతం పలకాల్సి వచ్చిందన్న మాట పట్టింపుల విషయంలో ఈ లొల్లి జరిగినట్లు చెబుతున్నారు. ఎవరి మండలాల్లో వాళ్లు కార్యక్రమాలు చేసుకుంటే పార్టీకే లాభం అన్న విషయంలో సత్యనారాయణ వాదించినట్లు సమాచారం. మొత్తానికి ట్రబుల్ షూటర్ హరీష్ రావు రాకతో పార్టీలో ట్రబుల్ జరగడం పట్ల కార్యకర్తలు కొంత మేర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# నాగారం డ్రైనేజీ నిర్మాణ పనులకు పూర్తి మద్దతు : ఎంపీ ఈటెల రాజేందర్



మొదటిపేజీ తరువాయి... ఈ సమావేశానికి మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్లు కౌకుట్ల అనంతరెడ్డి, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, గూడూరు సబితా, గూడూరు ఆంజనేయులు గౌడ్‌లు నేతృత్వం వహించారు.

"ముంపు సమస్యల పరిష్కారానికి డ్రైనేజీ నిర్మాణమే మార్గం" కాలనీ వాసులువర్షాకాలం ముంపు తీవ్రత తగ్గించేందుకు ప్రస్తుతం జరుగుతున్న డ్రైనేజీ పనులు ఎంతో అవసరమని ప్రజలు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు.రోడ్డు వైండింగ్ సమయంలో స్థలాలు కోల్పోయిన సుమారు 100 కుటుంబాలకు నష్టపరిహారం అవసరమని, డ్రైనేజీ మార్గాల్లో ఏర్పడిన అక్రమ నిర్మాణాలు తొలగించాల్సిన అవసరం ఉందని వివరించారు.

**"అభివృద్ధి పనులకు అడ్డుపడే వారిని తొలిసారిగా చూస్తున్నా" ఎంపీ ఈటెల**

ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ం "నా 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రజలకోసం ఎంతో చేశాను. అభివృద్ధి పనులు పూర్తయ్యాక నన్ను ఇంటికి భోజనానికి ఆహ్వానించిన వారిని చూశాను. కానీ ఇదే అభివృద్ధి పనులకు కొంత మంది అడ్డుపడే వారిని మాత్రం ఇప్పుడే తొలిసారిగా చూస్తున్నాను."

డ్రైనేజీ పనులకు కావలసిన నిధులను ప్రభుత్వం ను మెప్పించి హెచ్ఎండీఏ నుంచి... వర్షాకాలానికి ముందే రూ. 10 కోట్లు మంజూరు చేయించానని ఆయన తెలిపారు.

"ఈ నిధులు ప్రజల కోసం ం రాజకీయం కోసం కాదు. పనులు పూర్తవ్వాలి ం ఇదే నా ఆశయం" అని స్పష్టం చేశారు.

**ప్రధాన డిమాండ్లు ఇవే...**

నష్టపరిహారం ఇవ్వాలి

అభివృద్ధి పనులలో రోడ్డు వెడల్పుతో స్థలాలు కోల్పోయిన సుమారు 100 కుటుంబాలకు కేంద్ర నిబంధనల ప్రకారం 8 రెట్లు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.

**అక్రమ నిర్మాణాలు తొలగించాలి**

– దయార కుంట–చర్లపల్లి మధ్య నాలా పూర్తిగా కబ్జా అయినట్టు ప్రజలు తెలిపారు.

– మోడీ బిల్డర్స్ నాలపై గోడ వేసి నిర్మాణం చేపట్టారని ఆరోపించారు.

– చెరువుల పునరుద్ధరణ అవసరం

కోమటివానికుంట, దయారకుంట, చర్లపల్లి చెరువులను మంచినీటి వనరులుగా అభివృద్ధి చేయాలని, అనుసంధాన నాళాలను కబ్జాల నుంచి విముక్తం చేయాలని కోరారు.

**డ్రైనేజీ పనులకు మద్దతు**

ప్రస్తుతం జరుగనున్న పనులకు ఎంపీ ప్రభుత్వం నుంచి సాధించిన రూ. లు10 కోట్ల నిధులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.నష్టపరిహారం సహాయం ప్రభుత్వం అందిస్తే, మేమంతా ఎంపీ గారి వెంటే ఉంటాం అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 18 కాలనీల అధ్యక్షులు, కార్యదర్శులు, నక్క కిషోర్ గౌడ్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.సుమారు 200 మంది కాలనీ వాసులు భేటీ కాగా, తమ సమస్యలను ఎంపీకి వివరంగా తెలియజేశారు.



## నేడు బషీరాబాద్ మండలం ఎమ్మెల్యే పర్యటన

**బషీరాబాద్ మేజర్ న్యూస్ జూన్ 29 :** బషీరాబాద్ మండలం పరిధిలోని శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర స్వామి దేవాలయం కమాన్ నుండి దేవాల యం వరకు 95 లక్షలతో బీటీ రోడ్డు పనులను శంకుస్థాపన చేస్తారు అనంతరం 11 గంటలకు మండల ంలో కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. కార్యకర్తలు నాయకు లు పూర్తి సమాచారం కోసం కాంగ్రె స్ పార్టీకి సంబంధించిన అధ్యక్షుల ను ముఖ్య నాయకులను సంప్రదించగలరని కోరారు. ఈ సమావేశంలో పార్టీ సంస్థ గత నిర్మాణం భాగంగా మండల అధ్యక్షులు బ్లాక్ ప్రెసిడెంట్ నామినేట్ పదవులు ఆశావాహుల నుండి పార్టీ పరిశీలన పరిశీలకులు వినోద్ కుమార్ రెడ్డి ,రామి శెట్టి నరేందర్ రెడ్డి, దరఖాస్తు స్వీకరిస్తారు అని తెలిపారు.

# ఆషాఢంలో ఆధ్యాత్మిక శోభ

- "సాంప్రదాయం మన సంస్కృతి శక్తి" మునిగంటి జ్యోతి
- మహంకాళి అమ్మవారి సన్నిధిలో ఘనంగా రాంపల్లిలో గోరింటాకు ఉత్సవం
- భానువారం ఉదయం మహంకాళి-పోచమ్మ తల్లిదేవాలయాల్లో మహిళల ఉత్సవోత్సాహం, ఆరోగ్య సందేశంతో అనుసంధానం



మహంకాళి – పోచమ్మ అమ్మవార్ల సన్నిధిలో..
రాంపల్లి ఆర్ ఎల్ నగర్ మహిళలు

**కీసర, మేజర్ న్యూస్ (జూన్ 29):**
ఆషాఢ మాసంలో భానువారాన్ని పురస్కరించుకుని రాంపల్లిలో గోరింటాకు ఉత్సవం ఆధ్యాత్మికంగా, ఉత్సాహంగా జరిగింది. మహంకాళి అమ్మవారి మరియు పోచమ్మ తల్లిదేవాలయాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది మంది మహిళలు సంప్రదాయ వస్త్రధారణతో హాజరై, పరస్పరంగా గోరింటాకు వేయించుకున్నారు. అనంతరం తులసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించగా, సాంప్రదాయ గీతాలతో దేవాలయ పరిసరాలు మంగళ శోభను సంతరించుకున్నాయి.

**"ఇది భక్తి, ఆరోగ్యం, ఐక్యతకు ప్రతీక" మునిగంటి జ్యోతి**

ఈ కార్యక్రమానికి ముందుండి వ్యవస్థాపక పాత్ర పోషించిన మాజీ సర్పంచ్, ఆలయ సలహాదారు మునిగంటి జ్యోతి మాట్లాడుతూ ..

"ఇలాంటి సంప్రదాయ కార్యక్రమాలు మహిళల ఐక్యతను, ఆరోగ్య ఆవశ్యకతను తెలియజేస్తాయి. భవిష్యత్ తరాలకు మన సంస్కృతిని అర్థమయ్యేలా చేయాలి" అని పేర్కొన్నారు.




గోరింటాకు ఉత్సవంలో మహిళలు..

**మహిళల ఉత్సాహం ఉరకలేసింది:**

ఉత్సవ సమన్వయంలో పోట్ట శైలజ (దేవాలయ ఉపాధ్యక్షురాలు), సభ్యులు సింగిరెడ్డి లావణ్య, కందాడి పావని, గన్నోజు జయమ్మ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామస్థుల సహకారంతో ఉత్సవం మరింత భక్తిశ్రద్ధలతో సాగింది.

**ఆధ్యాత్మికతలో ఆరోగ్య సందేశం:**

గోరింటాకులో సహజ ఔషధ గుణాలు శరీరాన్ని శీతలీకరించడంలో సహాయపడతాయి. పచ్చని రంగు శుభ సూచకంగా భావించబడుతూ, శ్రీ మహాలక్ష్మిదేవిని ప్రసన్నం చేసుకునే ప్రక్రియగా ఈ సంప్రదాయం కొనసాగుతోంది.

## బాలాజీ స్వీట్ హౌస్ పకోడీలో పురుగులు

**దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 29)**: దోమ మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఉన్న శ్రీ బాలాజీ స్వీట్ హౌస్ పకోడీలో పురుగులు దర్శనమిస్తున్నాయి. దోమ మండలానికి చెందిన ముగ్గురు వ్యక్తులు పకోడీ తీసుకొని తిందామని చూడగా ఆ పకోడీ లోపల ఆకు తెలు కనబడడంతో ఆ వ్యక్తులు ఒకసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. ఒకవేళ చీకటి సమయంలో చూడకుండా తినేస్తే పరిస్థితి ఏంటని వ్యక్తులు మండిపడుతున్నారు. అధికారులు ఇలాంటి వాటిపైన చర్యలు తీసుకొని ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




దోమ బాలాజీ స్వీట్ హౌస్‌లో తినే పకోడీలో ఆకు తెలు

# జిల్లా అభివృద్ధి .. మాటలకే పరిమితం

మొదటిపేజీ తరువాయి...
అదేవిధంగా వికారాబాద్ పట్టణంలోని ప్రధాన కూడల్లు ఎన్టీఆర్ చౌరస్తా, బీ జే ఆర్ చౌరస్తా, ఎమ్ ఎస్ టి చౌరస్తల విస్తరణ చేపట్టాలని, ఎన్టీఆర్ విగ్రహాన్ని కొద్దిగా హైద్రాబాద్ వైపు జరిపి ప్రధాన చౌరస్తాను రౌండ్ గా తీర్చిదిద్దాలని, చౌరస్తాలలో సిగ్నల్ వ్యవస్థను పునరుద్ధరించాలని, సిసి కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకొని ట్రాఫిక్ సమస్య ను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో ఫోరం వ్యవస్థాపక సభ్యులు,రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభ ప్రద్ పటేల్ మాట్లాడుతూ... నిత్యం ప్రమాదాలకు కారణం అవుతున్న పోలీస్ అకాడమీ– మన్నెగూడ జాతీయ రహదారి( ఎన్ ఎచ్ 163) పనులను తక్షణమే చేపట్టా లని డిమాండ్ చేశారు. లేనిచో త్వరలో దీనిపై కార్యాచరణను తీసుకుం టామని హెచ్చరించారు. సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు వెంకటరత్నం,శ్రీశైలం లు మాట్లాడుతూ... జిల్లా ప్రజల చిరకాల కోరిక అయినా గ్రామీణ విశ్వవిద్యాలయం ఒకటి వికారాబాద్‌లో ఏర్పాటు చేయాలని, జిల్లాలో కేంద్రీయ విద్యాలయం,నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. వ్యాపార వర్గాల తరపున కే.విజయ కుమార్ మాట్లాడుతూ..

. అనంతగిరి అభివృద్ధి కి చర్యలు తీసుకోవడం లేదని, ఎవరు అధికారంలో ఉన్నా మాటలకే పరిమితం అవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే అనంతగిరి ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో న్యాయవాదులు అశోక్,ఆనంద్ గౌడ్ లు మాట్లాడుతూ వెనుకబడిన వికారాబాద్ జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని,ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టులు లేని జిల్లాగా మిగిలి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను జిల్లాలో వెంటనే చేపట్టి త్వరగా పూర్తి చేయాలని కోరారు.ఫోరం ప్రతినిధులు దేవదాస్,మాణిక్ రెడ్డి, మారుతి, ఫ కృ ధీ న్ లు మాట్లాడుతూ... వికారాబాద్ కు పలు రైల్వే గేట్లు తీవ్ర ఇబ్బందు లకు గురిచేస్తోన్నాయని, ముఖ్యంగా అనంతగిరి, రామయ్య గూడ, గంగారం మార్గాలలో రైల్వే ఓవర్ బ్రిడ్జి ల నిర్మాణం చేపట్టా లని కోరారు. పరిగి నియోజకవర్గ ప్రతినిధి న గే ష్,రాము మాట్లాడు తూ వికారాబాద్–కృష్ణ రైల్వే మార్గాన్ని చేపట్టాలని,జిల్లా లో యువత కోసం నైపుణ్యాభి వృద్ధి కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు.సమావేశంలో తెలంగాణ లెక్చరర్ ఫోరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తిరుపతి రెడ్డి, మహేష్ లు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థలు అన్నింటినీ మంజూరైన చోటనే నడపాలని,స్వంత భవనాలు నిర్మించాలని కోరారు. సమావేశం లో వివిధ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికి ఫోరం చేసే ప్రతి కార్యక్రమానికి తమ మద్దతు ఉంటుందని,అంశాల వారిగా కార్యాచరణను తీసుకొని జిల్లా ప్రజాప్రతినిధులకు,అధికారులకు నివేదిస్తూ ముందుకు సాగాలని సూచించారు. అనంతరం వికారాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి అంశాల వారిగా సమస్యలను తీసుకొని జిల్లా ప్రజాప్రతినిధులకు, అధికారులకు నివేదించాలని, సమస్యలు పరిష్కారం అయ్యే వరకు కార్యాచరణను చేపట్టాలని వికారాబాద్ డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ ఫోరం( వి ధి ధి ఎఫ్ ) సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ విద్యాసంస్థల ప్రతినిధులు సుధాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఉద్యోగ సంఘాల తరపున ఆకుల నంద కుమార్, మహిళా సంఘాల తరపున గీతా, జర్నలిస్టుల తరపున షఫీ,రామచందర్, సామాజిక కార్యకర్త పలుమద్ది శీను, శాంత్ కుమార్,దళిత సంఘాల నాయకులు పి.అనంత య్య,అధ్యాపకులు జగన్నాథం తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఆధ్యాత్మికత, భక్తిభావాలు పెంపుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి

- ఇర్విన్ గ్రామంలో ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి ఏఎంసి మాజీ చైర్మన్ రూ.20వేల విరాళం
- బికెఆర్ సమకూర్చిన విరాళాన్ని ఆలయకమిటీకి అందజేసిన యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 29): సమాజంలో శాంతికి దోహదం చేసే ఆధ్యాత్మిక, భక్తిభావాల పెంపుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి కోరారు. దేవాలయాల అభివృద్ధి, నిర్మాణాలకు తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో నూతనంగా నిర్మించతలపెట్టిన ఎల్లమ్మ దేవాలయానికి ఏఎంసి చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి 20వేల రూపాయల విరాళం అందజేశారు. ఈ మేరకు ఆయన సమకూర్చిన 20వేల రూపాయల విరాళాన్ని ఆదివారం యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లి అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొడ్డు యాదయ్యలు ఆలయకమిటి చైర్మన్ పగుడాల వెంకటయ్య (ధర్మ) కాంగ్రెస్ నాయకులు బావాండ్లపల్లి కోటయ్య తదితరులతో ఆలయకమిటికి అందజేశారు.



అంతకుముందు ఏఎంసి మాజీ చైర్మన్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ఇర్విన్‌లో ఎల్లమ్మ దేవత ఆలయ నిర్మాణానికి తోడ్పాటునివ్వాలని కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి గ్రామస్థులు కోరడంతో తనవంతుగా 20వేల రూపాయల విరాళం అందజేసినట్లు తెలిపారు. అదే విధంగా మండలంలోని అన్ని గ్రామాలు, తాండాలలో ఆధ్యాత్మిక పెంపుకు సంపూర్ణ సహకారం అందిస్తానని వివరించారు. ఆలయకమిటికి బికెఆర్ సమకూర్చిన విరాళం అందజేసినవారిలో ఇర్విన్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

# రాంబల్‌నాయక్‌ను పరామర్శించిన మాజీ మంత్రులు

## – గోప్య నాయక్‌కు నివాళులర్పించిన హరీష్‌రావు, శ్రీనివాస్‌గౌడ్





కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 29): రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు రాంబల్‌నాయక్‌ను రాష్ట్ర మాజీ మంత్రులు తన్నీరు హరీష్‌రావు, విరసనోళ్ల శ్రీనివాస్‌గౌడ్‌లు కేశంపేట మండలం పొడగుట్టతండాలో ఆదివారం పరామర్శించారు. రాంబల్‌నాయక్ తండ్రి గోప్య నాయక్ గత గురువారం రోజు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రులు హరీష్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్యయాదవ్, జైపాల్‌యాదవ్, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్‌లతో పాటు పలువురు నాయకులు రాంబల్‌నాయక్‌ను పరామర్శించి ఆయన తండ్రి గోప్య నాయక్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రవీందర్‌యాదవ్, కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, జగదీశ్వర్‌గౌడ్, పల్లె నర్సింగ్‌రావు, మురళీధర్‌రెడ్డి, తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీశైలంగౌడ్, వెంకట్‌రెడ్డి, తిరుమలరెడ్డి శ్రీనివాస్, ధన్‌రాజ్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్‌గౌడ్, సురేష్‌యాదవ్‌లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంవిధాన్ బచావో ప్రోగ్రాం కమిటి చైర్మన్‌కు కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు



మహేశ్వరం మేజర్ న్యూస్ ( జూన్ 29): తెలంగాణ కాంగ్రెస్ సంవిధాన్ బచావో ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన డాక్టర్ పూంజల వినయ్ కుమార్ ని ఆదివారం కిసాన్ కాంగ్రెస్ మహేశ్వరం మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు గోల్లూరి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు తిరుమల సుధాకర్, బుడుగు రాఘవేందర్,రవీందర్ నాయక్,క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌పై దుష్ప్రచారం మానుకోవాలి

## – పచ్చ మీడియా కంపు తెలంగాణకు తలవంపు –డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి




చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 29) : రాజకీయంగా కేటీఆర్‌ను ఎదురుకునే దమ్ము లేక దుష్ప్రచారం చేస్తున్నారని డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి మండిపడ్డారు. అదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... బీఆర్‌ఎస్ కుటుంబంపై ఆంధ్ర పత్రికలు, టీవిలు టార్గెట్ చేస్తున్నాయని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని సవాల్ చేసేలా విషపు వ్రాతాలు రాస్తున్నారని మండిపడ్డారు. పచ్చ మీడియా కంపు తెలంగాణకు తలవంపులు తెస్తుందని ధ్వజమెత్తారు. తెలంగాణ విధ్వంసానికి రేవంత్‌రెడ్డి, చంద్రబాబులు జాయింట్ ఆపరేషన్ మొదలుపెట్టారన్నారు. పచ్చమీడియా, బీజేపీ కూడా తెలంగాణ వ్యతిరేక కుట్రల్లో భాగస్వామమే అని అన్నారు. పచ్చమీడియా గేమ్ షోకు చంద్రబాబు, రేవంత్‌రెడ్డిలే స్పాన్సర్లని తెలిపారు. కేటీఆర్ ప్రతిష్టను దెబ్బతీసేలా ఆంధ్ర పేపర్, టీవీలో పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. అన్నం పెడుతున్న పురటి గడ్డకే సున్నం పెడుతున్న కాంగ్రెస్ రాక్షస సంతతి అని, తెలంగాణకు భస్మాసుర హస్తం, ఆంధ్రకు అభయ హస్తం అన్నారు. బీఆర్‌ఎస్ ఉద్యమ శక్తిని చూపెట్టి తెలంగాణను నిలబెడుతామన్నారు. కేసీఆర్ కుటుంబం, బీఆర్‌ఎస్ పార్టీ జోలికొస్తే తరిమికొడుతామని హెచ్చరించారు.

# యువకులు ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 29):తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం యువకులు ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలనిమజ్లిస్ పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షుడు ఓమర్ బామ్ అన్నారు.ఆదివారం షాహిన్ నగర్ లోని టి ఎం జి ఫంక్షన్ హాల్ లో మజ్లిస్ ఏ ఉలమాయే హుఫాజ్ వా దానిశ్వరనే మిల్లత్,ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నుప్రారంభించి మాట్లాడుతూ. యువకులు శివరామ్ పల్లి లోని తలసేమియా వ్యాధి గ్రస్తులు చికిత్స పొందుతున్న ఆసుపత్రిని ఓ సారి స్నేహితులతో కలసి పరిశీలించలన్నారు.తలసేమియా వ్యాధి గ్రస్తులు నేల కు ఓ సారి రక్తం మార్పిడి చేయకుంటే వారు జీవించ లేరన్నారు.ఆరోగ్యాంగా ఉన్న ప్రతి ఒక్కరూ తలసేమియా వ్యాధి గ్రస్తులకు రక్త దానం చేసి ప్రాణదానంచేసిన పుణ్యం లభిస్తుండన్నారు.రక్తదానములో మూడు వందల యాభై ఐదు మంది పురుషులు, నలుభై ఏడు మంది మహిళలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం లో హాఫిజ్ అబ్దుల్ హది, డా ముస్తఫా అలీ సుఫియాని,సయ్యద్ అబ్దుల్ రౌఫ్,కరీమ్ అన్సారీ,సయ్యద్ అహ్మద్ అలీ సోఫి,జీయా,యూసుఫ్ పటేల్,మొహసిన్,బాబా భాయ్, జియా, రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

# వంగూరి యాదవ రెడ్డికి శాలువాతో సత్కారం: దేప భాస్కర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 29):రంగారెడ్డి జిల్లా ప్రముఖ సంఘ సేవకుడు వంగూరి యాదవ రెడ్డికి డాక్టరేట్ పురస్కారం లభించడంతో ఆయననుశాలవాతో ఘనంగా సత్కరించిన మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ. వంగూరి యాదవ రెడ్డి సేవ దృక్పథంతో ప్రజల పట్ల నిబద్ధత విలువలతో కూడిన జీవనశైలి అయినను ఈ గౌరవానికి అర్హుడుగా చేశాయని పేర్కొన్నారు. అనంతరం వంగూరి యాదవ రెడ్డి మాట్లాడుతూ... ఇన్నేళ్లుగా ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా చేస్తున్న సేవలకు గౌరవ డాక్టరేట్ రూపంలో గుర్తింపు రావడం సంతోషంగా ఉందన్నారు. దీనికి నా సేవలను గుర్తించి, ప్రతిపాదించి ఈ అరుదైన గౌరవం దక్కడానికి కారకులైన బహుముఖ ప్రజ్ఞాశాలి నా స్నేహితుడు ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు అని, వెంకన్న బాబుకు సభాముఖంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలుక ఉపేందర్ రెడ్డి, పున్న గణేష్ నేత, వెంకటేష్ గుప్తా, తలాటి రమేష్ నేత, రామకృష్ణ గౌడ్, లింగస్వామి గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాంబాల్‌నాయక్‌కు మాజీ మంత్రి హరీష్‌రావు పరామర్శ



కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూన్ 29):కొత్తూర్ మండలం ఎక్లాస్‌ఖాన్‌పేట్ గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు రాంబాల్‌నాయక్ తండ్రి ఇటీవలే మృతిచెందారు. ఈమేరకు విషయం తెలుసుకున్న మాజీ మంత్రులు తన్నీరు హరీష్‌రావు, శ్రీనివాస్‌గౌడ్‌లు ఉమ్మడి మహబూబ్‌నగర్ శాసనమండలి సభ్యులు నగారకుంట నవీన్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆదివారం ఎక్లాస్‌ఖాన్‌పేట్‌కు చేరుకొని రాంబాల్‌నాయక్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాల బిఆర్‌ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ,ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు రాంబాల్‌నాయక్ కుటుంబీకులు, వివిధ మండలాల బిఆర్‌ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు తాండూరు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు ప్రారంభం...

- నాలుగు మండలాల్లో కార్యకర్తల సమావేశాలు
- జోరుహెూరుగా సాగనున్న సమావేశాలు
- సమావేశాల్లో పాల్గొననున్న లోకల్

ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తోపాటు పలువురు రాష్ట్ర నేతలు



**తాండూరు,మేజర్ న్యూస్(జూన్ 29):** తాండూరు నియోజికవర్గం స్థాయిలో ఈరోజు సోమవారం నాడు వివిధ అభివృద్ధి పనుల తోపాటు కార్యకర్తల సమావేశాలను ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగానే వివిధ అభివృద్ధి కార్యక్రమాలు,సమావేశాల గురించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రతినిధులు ఆదివారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు.అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ముందుగా యాలాల మండలంలోని పగిడిపల్లి నుండి పటేల్ చింతతాండా వరకు ఒక కోటి ఎనభై ఐదు లక్షలతో ఏర్పాటు చేసిన బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారు.అలాగే బషీరాబాద్ మండలం లోని శ్రీ ఏకాంబ్రేశ్వర స్వామి దేవాలయం ఖమాన్ నుండి దేవాలయం వరకు తొంభై ఐదు లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును శంకుస్థాపన చేయనున్నారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తోపాటు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలైన పలువురు పాల్గొననున్నారు.అలాగే పార్టీ కార్యక్రమాలల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నేతలు,పరిశీలకులైన వినోద్ కుమార్ రెడ్డి, రాంశెట్టి, నరేందర్ పాల్గొననున్నారు. అభివృద్ధి కార్యక్రమాల తర్వాత నియోజకవర్గం లోని బషీరాబాద్, యాలాల,తాండూరు మండలం,పెద్దేముల్, తాండూరు మునిసిపల్ పరిధిలో కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నారు.ఈ సమావేశాల్లో పార్టీకి సంబంధించిన నామినేటెడ్ పదువులు,మండలాల మరియు మున్సిపల్ అధ్యక్ష పదవుల కోసం ఆశ పడుతున్న వారి నుండి దరఖాస్తులు స్వీకరించనున్నారు, అందుకుగాను ఆయా మండలాలకు చెందిన పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రతినిధులు పేర్కొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తిలో పదవీ విరమణ సర్వసాధారణం

- ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి
- ప్రధానోపాధ్యాయుడు ఎన్ హన్మప్ప సేవలు మర్చిపోలేనివి
- తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానోత్సవం
- ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన

**యాలాల మేజర్ న్యూస్ :(జూన్ 29)**
ఉపాధ్యాయ వృత్తిలో ఉద్యోగులకు పదవి విరమణ ప్రతి ఒక్కరికి తప్పనిసరి అని ఉమ్మడి మహబూబ్ నగర్ రంగారెడ్డి,హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు ఏవీఎన్ రెడ్డి అన్నారు. ఆదివారం అక్కంపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఎన్ హన్మప్ప పదవీ విరమణ అభినందన సభలో హాజరై శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... తాండూరు తులసి గార్డెన్ లో ప్రధానోపాధ్యాయుడు హన్మప్ప పదవి విరమణ మహెూత్సవం గత 30 సంవత్సరాలుగా తన ఉద్యోగ జీవితాన్ని విద్యా సేవకే అంకితంగా మార్చుకొని నిరంతరం నూతన తరం కోసం విద్యాబోధనలో ప్రతిభ కనబరిచిన అక్కంపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు



హన్మప్పను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉద్యోగ పదవి విరమణ మహెూత్సవంలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులు హన్మప్ప మాట్లాడుతూ....

ఉపాధ్యాయ వృత్తి ప్రస్థానంలో ఎందరెందరో విద్యార్థులను జాతి గర్వించే ఉత్తమ పౌరులను తీర్చిదిద్దిన హన్మప్ప విధి నిర్వహణను మించిన దేశసేవ లేదని తపించి సమయపాలన, అంకితభావంతో విధులు నిర్వహించి ఉపాధ్యాయ లోకానికి ఆదర్శంగా నిలిచారన్నారు,ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా తపస్ అధ్యక్షులు కొత్త గండి అంజిరెడ్డి, భాస్కర్ యోగి ప్రచార కార్యదర్శి జాతీయ సాహిత్య పరిషత్, సభాధ్యక్షులు శ్రీనివాసరావు యాలాల్ తపస్ అధ్యక్షులు,యాలాల్ ఎంఈఓ దర్మిది రమేష్, బషీరాబాద్ ఎంఈఓ దూస రాములు,విష్ణువర్ధన్ రెడ్డి,సుధాకర్ అగ్గనూరు ఉపాధ్యాయులు ,యాలాల్ మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,పిఆర్టియు యాలాల్ శాఖ అధ్యక్ష కార్యదర్శులు కృష్ణరెడ్డి, రాములు వివిధ సంఘాల ప్రతినిధులు,స్థానిక ప్రజాప్రతినిధులు, బంధు మిత్రులు,శ్రేయోభిలాషులు పాల్గొన్నారు,




# అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

## 25 ఏళ్ల తర్వాత కలుసుకున్న బాల్య మిత్రులు



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

**కొడంగల్, మేజర్‌న్యూస్ (జూన్ 29):**
కొడంగల్ పట్టణంలోని శ్రీ బాలాజీ కేజీ ఉన్నత పాఠశాల 1999-2000 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రాంతాలు, వివిధ హోదాల్లో ఉన్న బాల్య మిత్రులు 25 ఏళ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనంతో కలుసుకొని ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమ పాఠశాల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్దులు నేర్పించి ఉన్నతికి కారణమైన అప్పటి ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటప్ప, ఉపాధ్యాయులు పద్మావతి, శరత్‌కళ, రవికుమార్, నారాయణ, నర్సింగ్‌నాయక్, పూర్వ విద్యార్థులు రవికుమార్, అనంతప్రసాద్ చారి, శ్రీనివాస్, వినోద్‌కుమార్, సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే గిరిజనుల సమగ్రాభివృద్ధి

- ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్



**కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 29) :**
కాంగ్రెస్‌తోనే గిరిజనుల సమగ్రాభివృద్ధి సాధ్యమని ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కనీసం ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నారన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూర్‌తో సొంతింటి కలను సాకారం చేస్తున్న ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ సొంత ఇంటిలోనే జీవించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గిరిజన తండాలకు ప్రత్యేక నిధులు కేటాయించడంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి సహకారంతో కొడంగల్ నియోజకవర్గంలోని గిరిజన తండాలు అభివృద్ధి, సంక్షేమం వైపు దూసుకువెళ్తున్నాయన్నారు.

# సాయిచంద్ విగ్రహ ఆవిష్కరణకు తరలిన నాయకులు



సాయిచంద్ విగ్రహ ఆవిష్కరణకు తరలి వెళ్తున్న నాయకులు

**కొడంగల్, మేజర్‌న్యూస్ (జూన్ 29):** తెలంగాణ ఉద్యమకారుడు, గిడ్డంగుల శాఖ కార్పోరేషన్ మాజీ చైర్మన్ సాయిచంద్ మౌర్య విగ్రహ ఆవిష్కరణకు నాయకులు తరలి వెళ్లారు. ఆదివారం అమరచింతలో సాయిచంద్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి స్థానిక అంబేడ్కర్ చౌరస్తా నుంచి తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, దళిత సంఘాల నాయకులు డప్పు శ్రీనివాస్, మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షుడు చిన్నికృష్ణ, తెలంగాణ ఉద్యమకారుడు గౌరగాళ్ల కృష్ణ, ప్రకాశ్, బాలకృష్ణయ్య, కృష్ణయ్య, డప్పు సురేశ్, దీపక్, కళాకారుడు బాలు తదితరులు తరలి వెళ్లారు.

# సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ నియామకం



ఉపాధ్యక్షులు శ్రీశ్రీశ్రీ కృష్ణ స్వామి మహారాజ్



రైతు సేన బాధ్యతలు చేపట్టిన నేనావత్ భీమా నాయక్

దోమ, మేజర్ న్యూస్ (జూన్ 29): సామాజిక రాజకీయంగా సంస్కృతికంగా అసమానతకు గురవుతున్న లంబాడీల హక్కులను చైతన్య పరిచేందుకు చట్టబద్ధంగా ప్రభుత్వ పరమైన హక్కుల సాధనకై సేవాలాల్ సేన కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ధర్మ జగరణ అధ్యక్షులు శ్రీ శ్రీ శ్రీ కిషన్ స్వామి మహారాజ్ అన్నారు. తండాలో స్వయంపాలనకై 500 మందికి పైగా ఉన్న జనాభా గలిగిన తండాను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలకు పదవులు అందించడం జరిగింది. దీనిలో భాగంగా శ్రీ శ్రీ శ్రీ కిషన్ మహారాజ్ ను రాష్ట్ర ధర్మ జాగరణ సమితి అధ్యక్షులుగా, రాష్ట్ర అధికార రైతు సేన బాధ్యతలు చేపట్టినైన నేనవత్ భీమా నాయక్ నియమితులు అయ్యారు. దీంతో వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**బంట్వారం, మేజర్‌న్యూస్ (జూన్ 29):** సుల్తాన్‌పూర్ గ్రామ పరిధిలో ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే... సంగారెడ్డి జిల్లా పాశేపల్లి గ్రామానికి చెందిన మేతరి రమేష్(30) ఈనెల 27 నాడు బంట్వారం మండలం సుల్తాన్ పూర్ గ్రామంలో తన చెల్లి ఇంటికి కుటుంబ సభ్యులతో పాటు వచ్చాడు. ఆ రోజు సాయత్రం ఇంట్లో అందరు తిని పడుకున్న తర్వాత ఇంట్లో నుండి గోడదూకి వెళ్లిపోయాడు. గ్రామ చివర్లో నాగుపల్లి నారాయణ పొలంలో వేప చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు మృతుడి భార్య మేతరి సరోజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్‌లు తెలిపారు.

# నియోజకవర్గంలోని ప్రతి గ్రామము తాండాలలో నీటి శుద్ధి కేంద్రాల ఏర్పాటె ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి







ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 29 ): నియోజకవర్గంలోని ప్రతి గిరిజన తండాలు, గ్రామాలలో నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే ఐక్యత ఫౌండేషన్ యొక్క ముఖ్య లక్ష్యం అని టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు, ఆదివారం ఆమనగల్లు మున్సిపాలిటీ మూడో వార్డు ఎర్రబిక్య తండాలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన నీటిశుద్ధి కేంద్రాన్ని రాఘవేందర్ రెడ్డి ప్రారంభించారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.తాండ గిరిజనుల కోరిక మేరకు రూ.1,50,000/-(ఒక లక్షా యాభై వేలతో)మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుతో తండావాసుల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు రాబోవు రోజుల్లో నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. నీటి శుద్ధి కేంద్రాలతో పాటు, నిరుద్యోగ యువతీ యువకులకు, ఉద్యోగ కల్పనకు కృషి చేస్తానని అదేవిధంగా గ్రామాలలోని దేవాలయాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ, ఆపదలో ఉన్న వారికి అంబులెన్స్ ల ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు .అనంతరం ఎర్రబిక్య తండా లో పర్యటించిన ఆయన హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు ఆలయానికి విచ్చేసిన ఆయనను గుడి నిర్వాహకులు పూలమాలు శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీమాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, నాయకులు మాలేపల్లి బొబ్బిలి, రాజశేఖర్, కృష్ణ, బిచ్య, మోత్య, సక్ర, హనుమంతు, నంగ్రియ, గంగ్య, హర్య, రాములు, శ్రీను, పండు, రమేష్, భాస్కర్, సికిందర్, శివ, లాలు, శ్రీను, కుమార్, చిన్న, భాస్కర్, వినోద్ లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇళ్లను స్వాధీనం చేసుకున్న లబ్ధిదారులు

## అధికారుల అలసత్వంతో గృహ ప్రవేశం చేసిన లబ్దిదారులు





మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 29) : పేద ప్రజల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు జాప్యంపై లబ్ధిదారుల్లో ఆగ్రహం పెల్లుబుకుతోంది. ఇళ్ల కోసం ఎదురు చూసి ఓపిక నశించడంతో లబ్ధిదారులు ఇళ్లను స్వాధీనం చేసుకున్న ఘటన ఆదివారం మండల కేంద్రంలోని లింగంపల్లి గేట్ వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూంల వద్ద చోటుచేసుకుంది. సంవత్సరాలుగా వేచి చూస్తున్న లబ్ధిదారులు ప్రభుత్వ నిర్ణయంపై అసహనం వ్యక్తం చేశారు. ఓ వైపు ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ , కిరాయి ఇండ్లలో ఉంటూ అద్దె చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని అందుకే తమ ఇళ్లను స్వాధీనం చేసుకున్నామని లబ్ధిదారులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న ఆర్ఐ రమేష్ అక్కడికి చేరుకొని లబ్ధిదారులతో మాట్లాడారు.. ఇండ్లలో మౌలిక సదుపాయాలు కల్పించి త్వరలోనే లబ్ధిదారులందరికీ ఇండ్లను అప్పగిస్తామని, ఇంకా పనులు మిగిలి ఉన్నాయని చెప్పారు. ఇండ్లను దౌర్జన్యంగా స్వాధీనం చేసుకోవడం నేరమవుతుందని నచ్చజెప్పారు. తమ ఇండ్ల పట్టాలు ఇచ్చేంత వరకు ఇక్కడి నుండి కదిలేది లేదని లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే ఎర్ర జెండా అక్కడ ఉంట్టుంది : సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జూన్ 29): తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ శాఖ సీపీఐ మహాసభను ఆదివారం జిల్లా సమితి సభ్యులు పి.శివకుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్బంగా యాదయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతం అంటేనే అది ప్రజల సిద్ధాంతమని, నిరంతరం ప్రజల సమస్యలపై పనిచేసే సిద్ధాంతం అని అన్నారు.ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే ఎర్ర జెండా అక్కడ ఉంటుందని ఆయన అన్నారు.దేశంలో ప్రజలు తీవ్రమైన ఆర్థిక అసమానతలతో ఉన్నారని, ఆర్థిక సమానత్వాన్ని సాధించకుండా దేశం ముందుకు సాగడం అసాధ్యామన్నారు.రాగన్నగూడ శాఖ పరిధిలో అనేకమైన డ్రైనేజ్ సమస్యలు, మంచినీటి సమస్యలు, కాలనీ రోడ్డు సమస్యలు ఉన్నాయని వాటిని తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై పనిచేయాలని అన్నారు.రాగన్నగూడ వార్డు పరిధిలో అనేక సమస్యలపై సీపీఐ పార్టీ పోరాడుతుందన్నారు.యువత మత్తుకు బానిస కాకుండా యువతకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు.అనంతరం సీపీఐ రాగన్నగూడ శాఖ నూతన కార్యదర్శిగా పల్లపు శివకుమార్, సహాయ కార్యదర్శిలుగా శ్రీకాంత్, లోకేష్ లతో పాటు 9 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సమితి సభ్యులు జనార్ధన్, శ్రీనివాస్ గౌడ్, కొండిగారి శివకుమార్, శ్రీకాంత్, గోవర్ధన్, లోకేష్, పృధ్వి, వంశీ, నాగేశ్వర్, దేవా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన సేవలను అందించాలి

## –డీసీసీబీ చైర్మెన్ కొత్తకుర్వ సత్తయ్య



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 29) ః రైతులకు సోసైటి ద్వారా మెరుగైన సేవలను అందించాలని డీసీసీబీ చైర్మెన్ కొత్తకుర్వ సత్తయ్య అన్నారు. చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి స్వంత నిధులు రూ.31లక్షలతో నిర్మించిన సోసైటి కార్యాలయాన్ని డీసీసీబీ చైర్మెన్ కొత్తకుర్వ సత్తయ్య సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులకు సకాలంలో రుణాలు అందించాలని, రైతులకు మెరుగైన సేవలందిస్తేనే వారి మన్ననలు పొందుతామని చెప్పారు. చేవెళ్ల సహకార సంఘం అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని అయన తెలిపారు. రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. స్వంత నిధులతో భవనం చాలా బాగా నిర్మించారని చైర్మెన్‌ను అభినందించారు. ఆయనతో పాటు వైస్ చైర్మెన్ రవిగౌడ్, గుండాల సహకార సంఘం చైర్మెన్ నక్క బుచ్చిరెడ్డి, డైరెక్టర్లు మధుసూదన్‌రెడ్డి, నర్సింలు, ఏజీఎం ప్రభాకర్,మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, సోసైటి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

## బి జె ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి



గండిపేట్, మెజర్ (న్యూస్ జూన్29)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేకానికి పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. కొంతమంది కాంగ్రెస్ పార్టీ ముసుగు కప్పుకొని పార్టీ కి నిరంతరం శ్రమిస్తున్న కార్యకర్తలను తమ స్వార్ధ రాజకీయం కోసం కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని. పార్టీకి చెడ్డ పేరు చేస్తున్నారు అని అసహనం వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్తానని వెల్లడించారు. పార్టీకి చెడ్డ పేరు తెచ్చే నీచ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. కార్యకర్తలకు కూడా ఎవరైనా ఇబ్బంది పెడితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ కి మంచి భవిష్యత్తు ఉందని వెల్లడించారు.

# చిచ్చర పిడుగు 9 ఏళ్ల చానస్య గౌడ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 29):మామిడిపల్లికి చెందిన 9 ఏళ్ల చిచ్చర పిడుగు చానస్య గౌడ్ 20వ జాతీయ ఐస్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్-2025లో ఒక రజతం, ఒక కాంస్య పతకాన్ని గెలుచుకోవడం తన రాష్ట్రాన్ని గర్వంగా నిలబెట్టింది. ఈ ఛాంపియన్‌షిప్ ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో జరిగాయి. దేశవ్యాప్తంగా ప్రతిభావంతులైన స్కేటర్ల భాగస్వామ్యం కనిపించింది.9 నుండి 10 సంవత్సరాల వయస్సు గల విభాగంలో పోటీ పడిన చానస్య, జూనియర్ ఐస్ స్కేటింగ్‌లో తన అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి మంచుపై అసాధారణ నైపుణ్యాలను, దృఢ సంకల్పాన్ని ప్రదర్శించింది. అత్యుత్తమ ప్రదర్శన ఆమెకు రజతం, కాంస్య పతకాలను సంపాదించిపెట్టింది. ఇది ఆమె కృషి, క్రీడ పట్ల అంకితభావానికి నిదర్శనం.చానస్య సాధించిన విజయం తెలంగాణ, అంతకు మించి ఉన్న యువ ఔత్సాహిక స్కేటర్లకు ప్రేరణ. జాతీయ స్థాయిలో ఆమె విజయం ఐస్ స్కేటింగ్‌లో ఉజ్వల భవిష్యత్తుకు ఒక ఆశాజనకమైన ప్రారంభం. ఆమె భవిష్యత్ ప్రయత్నాలలో ఆమె నిరంతర విజయాన్ని సాధించాలని చానస్య కుటుంబ సభ్యులు, మామిడిపల్లి గ్రామస్తులు అభినందించారు.

# సర్వేయర్‌ను సస్పెండ్ చేయాలి



▸▸ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు డిమాండ్

▸▸ తొలగించిన సిసి రోడ్డును పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

యాలాల్ మేజర్ న్యూస్:(జూన్ 29) మండలం రాస్నం గ్రామంలో దళితుల స్మశాన వాటికను సందర్శించిన,ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు మాట్లాడుతూ రాస్నం గ్రామం పరిధిలోని సర్వేనెంబర్ 129 దళితుల స్మశాన వాటికలో రోడ్డును జెసిబితో తొలగించి, పేదల భూములు ఆక్రమించుకొని దళితులకు ముస్లింలకు మధ్య గొడవ సృష్టించే విధంగా స్థానిక పెత్తం దారుడు తనకు అనుకూలమైన సర్వేయర్ పిలిపించుకొని తన యొక్క భూమి సర్వే చేయించుకుని చుట్టు పక్కల ఉన్న దళితుల,ముస్లింల భూములను అక్రమంగా దౌర్జన్యంగా కబ్జా చేశారు, విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్రమైన సర్వే నిర్వహించి దళితుల,ముస్లింల భూములను కాపాడవలసిన బాధ్యత,రెవెన్యూ అధికారులకు ఎంతైన ఉంది. అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మహిపాల్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప, రాస్నం గ్రామస్తులు కుమ్మరి పల్లి లక్ష్మప్ప,గంజాయి ఆశప్ప, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

▸▸ జూలై 13లోపు ఆన్లైన్‌లో నమోదు

▸▸ జిల్లా విద్యాధికారిణి ఐ. విజయ కుమారి విజ్ఞప్తి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 29):** విద్యా సంవత్సరం 2025 కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు అర్హులైన మరియు ఆసక్తిగల ఉపాధ్యా యులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి ఐ. విజయ కుమారి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆన్‌లైన్ దరఖాస్తు కోసం ఉపాధ్యాయులు స్వయంగా http://nation-alawardstoteachers.education.gov.in వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు చేయాల్సిన తుది తేదీ జూలై 13, 2025 అని ఆమె పేర్కొన్నారు. పూర్తి సేవా వివరాలు, విద్యా కృషి, సామాజిక పాత్ర తదితర అంశాలను దరఖాస్తులో సమర్పించాలి. జిల్లా స్థాయిలో ఎంపికైన అభ్యర్థులను రాష్ట్ర స్థాయికి ప్రతిపాదిస్తారు.

## శేషాద్రి నగర్ కాలనీలో పర్యటించిన కాంగ్రెస్ నాయకులు



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 29): నాలుగో డివిజన్ శేషాద్రి నగర్ కాలనీలో అభివృద్ధి సమస్యలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి తో పాటు పలువురు నేతలు పర్యటించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడ 4వ డివిజన్ శేషాద్రి నగర్ కాలనీలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి తో పాటు పలువురు నేతలు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కాలనిలో పర్యటించి కాలని వాసులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సమస్యను త్వరలో పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మీడియాపై దాడి... నిజాయితీ స్వేచ్ఛపై దాడి పిరికిపంద చర్య

### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి సయ్యద్ అబ్దుల్ రవుఫ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 29):ఫోన్ టాపింగ్ వ్యవహారంలో వార్తలు ప్రచురిస్తున్న మహా టి.వి, న్యూస్ ఛానల్ కార్యాలయంపై బీఆర్ఎస్ కార్యకర్తలు వీధి రౌడీల్లగా దాడి చేయడం ఒక హేయమైన చర్య అని ఆల్ ఇండియా కాంగ్రెస్, తెలంగాణ హెడ్ గిగ్ ఫ్లాట్ ఫామ్ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ రవుఫ్ తీవ్రంగా ఖండించారు. ఇటువంటి దాడులను సమాజంలోని ప్రతి ఒక్కరు ఖండించాలని, ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకొవాలి అని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ అయిన మీడియాపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అధికారంలో ఉన్న మన అక్కస్సుతో ఫోన్ టాపింగ్ చేయడం సిగ్గుమాలిన చర్య అని ఆయన తెలియజేశారు.ఇలాంటి సంఘటనలు మరొక్కసారి జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు, బాధ్యులైన వారి పట్ల కఠినంగా వ్యవహరించవలసిన అవసరం ఉందని అబ్దుల్ రవుఫ్ తెలిపారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని

-యువ నాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి -అంబేద్కర్ విగ్రహానికి లక్ష విరాళం



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 29) : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని బీజేపీ యువ నాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం చేవెళ్ల మాజీ ఎంపీపీ విజయలక్ష్మీరమణారెడ్డి తనయుడు డా.మల్గారి వైభవ్‌రెడ్డి రూ.లక్ష విరాళం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక కులానికో మతానికో చెందినవారు కాదని ఆయన అందరి వాడన్నారు. అంటరానితన నిర్మూలన కోసం అంబేద్కర్ చేసిన కృషి గొప్పదని, రాజ్యాంగం రచించి సమాజంలోని అన్ని వర్గాలకు సమన్యాయం కల్పించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజ్యాంగంలో ఆయన కల్పించిన హక్కులను సమాజంలోని ప్రతి ఒక్కరు ఉపయోగించగలిగితే ఆయనకు మనమిచ్చే గొప్ప గౌరవమన్నారు. అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, నాయకులు ఇంద్రాసేనారెడ్డి, గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, మచ్చేందర్, జయసింహరెడ్డి తదితరులు ఉన్నారు.

## బచ్పన్ అకాడమీ స్కూల్లో విద్యార్థి నాయకత్వ స్వీకరణ



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 29): బడంగ్ పేట్ బచ్పన్ అకాడమీ స్కూల్లో విద్యార్థిలకు వివిధ నాయకత్వ స్థానాలు స్వీకరించబడేయని పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో బచ్పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ బడంగ్ పేట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 2025 - 26 నూతన విద్యార్థి మండలి సభ్యుల నాయకత్వాలు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నర్సింహారెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... విద్యార్థి మండలి పెట్టుబడి వేడుకల్లో హెడ్ బాయ్, హెడ్ గర్ల్ , హౌస్ కెప్టెన్ లతో సహా విద్యార్థికి వివిధ నాయకత్వ స్థానాలు పాఠశాలలో ఇవ్వబడతాయని తెలిపారు. చిన్న ప్రొఫైల్ ప్రతి విద్యార్థి అర్హతలను విజయాలను వివరిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, బచ్పన్ అకడమిక్ హైట్స్ విద్యాసంస్థల చైర్మన్ చిగిరింత తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యం

★ మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర గౌరవ అద్యక్షుడు గడ్డం నర్సింహా గౌడ్




మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 29) : బీసీల రాజ్యాధికారం కోసమే బీసీలందరూ ఏకం కావాలని మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర గౌరవ అద్యక్షుడు గడ్డం నర్సింహ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా బీసీలను చైతన్య పరచడమే మన ఆలోచన సాధన సమితి లక్ష్యమని తెలిపారు. 75 ఏండ్లుగా దేశంలో రాజ్యాంగం అమలులో ఉన్నా బీసీలు రాజకీయ అంటరానితనానికి గురవుతూనే ఉన్నారన్నారు. ఏ రాజకీయ పార్టీలపై ఆధారపడాల్సిన అవసరం లేదని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీసీలను నిలబెట్టుకొని వారినే గెలిపించుకోవాలన్నారు. అందుకు ఐక్యంగా ముందుకు సాగాలని, గ్రామీణ స్థాయి నుంచి బీసీలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మారోజు రాజు, బీసీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, అశ్వాల బాల్‌రాజ్, జక్కుల యాదయ్య, సురేష్, సుంకం బాల్‌రాజ్, మహేందర్ యాదవ్, బాక జంగయ్య, కాసం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని నేడు హయత్ నగర్ లో శాంతియుత దీక్ష



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జూన్ 29) :తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో అనేక ఉద్యమాలు చేసి అలుపెరుగని పోరాటం చేసిన రాష్ట్ర ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంట్టుందని చెప్పి కాలం గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాయమాటలతో మభ్యపెడుతూ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని టీయూఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా యాదిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చలని టీయూఎఫ్ రాష్ట్ర పిలుపు మేరకు నేడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హయత్ నగర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న శాంతియుత దీక్షకు ఉద్యమకారులు పెద్ద ఎత్తున హాజరై ఉద్యమకారుల హామీలను నెరవేర్చుకునే విధంగా దీక్షను విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి - సీఐ శ్రీనాథ్

## ▶▶ తల్లిదండ్రుల పర్యవేక్షణే రక్షణ - సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండండి



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూన్ 29):** యువత మత్తుపదార్థాల వాడకంతో జీవితాన్ని నాశనం చేసుకోకుండా, సురక్షితంగా ఎదగాలంటే తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరమని శామీర్‌పేట్ సీఐ శ్రీనాథ్ సూచించారు. శనివారం రాత్రి మూడు చింతలపల్లి పురపాలక సంఘ పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామంలో, శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక మరియు శాంతి భద్రతలపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

**"డ్రగ్స్ విషయంలో గోప్యంగా సమాచారం ఇవ్వండి"**

సీఐ శ్రీనాథ్ మాట్లాడుతూ – "మత్తుపదార్థాలు వాడడం వల్ల యువత భవిష్యత్తు నేలమట్ట మవుతుంది. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై నిరంతరం కళ్లుంచాలి. డ్రగ్స్ పై ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం," అని తెలిపారు.

**సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

"తెలియని లింకులు క్లిక్ చేయరాదు. ఫేక్ కాల్స్‌కి స్పందించకూడదు. బ్యాంకు వివరాలు ఎవరికీ చెప్పొద్దు. మోసపోయినవారు వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేయాలి," అని సూచించారు.

**శాంతి భద్రతకు సీసీ కెమెరాలు అవసరం**

ప్రతి వీధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాల నివారణ సాధ్యమవుతుందని, గ్రామ శాంతి భద్రతకు ప్రజల భాగస్వామ్యం కీలకమని తెలిపారు. భయపడకుండా తమ సమస్యలను పోలీసులకు తెలపాలని ప్రజలను కోరారు.



ఈ కార్యక్రమంలో డీఐ రాజు, ఎస్ఐలు సోమిరెడ్డి, శశివర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, మర్యాల వీరేశం గుప్తా, యువ నాయకులు క్యాతం మధు కృష్ణ, కటికల గోపి, ఎల్లగౌని చిత్తయ్య గౌడ్, యువజన సంఘాల ప్రతినిధులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా 178వ జ్ఞానమాల కార్యక్రమం

## కీసర అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహణ




**కీసరలో 178వ అంబెద్కర్ జ్ఞానమాల కార్యక్రమం..**

**కీసర,మేజర్ న్యూస్ (జూన్ 29):** కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో 178వ వారం జ్ఞానమాల కార్యక్రమం ఆదివారం ఉదయం 9 గంటలకు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సంఘ మండల అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీర్యాల గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బండారి నర్సింగ్ రావు హాజరయ్యారు. "అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రజల్లోకి చాటి చెప్పే ఈ వేదికలో పాల్గొనడం గర్వకారణం" అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బక్కని కుమార్, సంతోష్, శ్రీనివాస్, రమేష్,ఎ. సాయిలు, కనకయ్య, పండుగ రాజలింగం, కిరణ్, బురిగల్ల మధు, మహేష్ పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి మున్సిపల్ కమిషనర్ శంకర్



**ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 29) :** ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని మున్సిపల్ కమిషనర్ శంకర్ కోరారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా పట్టణాన్ని హరిత మున్సిపాలిటీగా తీర్చి దిద్దే లక్ష్యంతో గత కొన్ని రోజులుగా చేపడుతున్న ప్లాంటేషన్ కి వర్షం అడ్డంకిగా మారిందని ఇంకా పెద్ద మొత్తంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చెపడతామని కమిషనర్ తెలిపారు. నర్సరీలో సరిపడ మొక్కలు ఉన్నాయని అవసరమైతే ఇంకా కొన్నిమొక్కలు అందుబాటులో ఉంచుతామని ఆయన చెప్పారు ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి వాటని సంరక్షించాలిని వర్షాలు సమృద్ధిగా కురవాలంటే చెట్లు ఎక్కువగా నాటడం వల్లనే వర్షాలు అధికంగా కురుస్తాయనే వాస్తవాన్ని చిన్నారుల దృష్టికి తీసుకు వెళ్లాలని అప్పుడే వారు మొక్కల పెంపకంపై దృష్టి సారిస్తారని ఆయన పేర్కొన్నారు. చిన్నారులలో శా యు దృక్పథం కూడా పెంపొందుతుందన్నారు.

# 40 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల కలిసిన వేళ



**ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు**

కందుకూరు, మేజర్ న్యూస్ (జూన్ 29): పూర్వ విద్యార్థుల ఉపాధ్యాయుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకుల మైలారం గ్రామం 1984 -85 సంవత్సరము పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం కర్మన్ ఘాట్ లోని శుభం కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 45 మంది విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయురాలు రమాదేవి, ఉపాధ్యాయులు కేశవులు, సదానందంలు పాల్గొన్నారు. 40 సంవత్సరముల క్రితము పదవ తరగతి పాసైన తర్వాత ఇన్ని సంవత్సరాలకు ఒక వేదిక పైన వచ్చి అందరూ కలుసుకొని మాట్లాడుకోవడం చెప్పుకోలేని సంతోష భరితులయ్యారు. ఈ సందర్భము 10వ తరగతిలో ఉన్న 14 -15 సంవత్సరాల వయసులోనికి వెళ్లిపోయినట్టు గత స్మృతులను స్మరించుకోవడం, ఉపాధ్యాయులు కూడా వారి వారి అనుభవసారము జీవితంలో జరిగిన అనుభవాలను కూడా చాలా చక్కగా వివరించారు. కార్యక్రమం చాలా అట్టహాసంగా జరిగింది అందరూ గత స్మృతులను స్మరించుకొని భావోద్వేగానికి గురి అయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పున్న బిక్షపతి, జేబీ లక్ష్మయ్య, జ్ఞానేశ్వర్, కృష్ణ, రమేష్, చెన్నయ్య చారి, గోపాల్, పద్మ, అరుణ, విజయలక్ష్మి, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి ఐక్యతా ఫౌండేషన్ సంపూర్ణ సహకారం

## ▶▶ కాన్గుబావితాండలో తుల్జాభవాని ఆలయ నిర్మాణానికి ఐక్యతా ఫౌండేషన్ రూ. లక్ష విరాళం

## ▶▶ కాంగ్రెస్ నాయకులు, ఐక్యతా ఫౌండేషన్ సభ్యులతో కలిసి విరాళం చెక్కు అందజేసిన ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



ఆలయ నిర్మాణానికి విరాళం చెక్కు అందజేస్తున్న ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 29): కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలు, తాండాలలో పేదల అభ్యున్నతికి సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు దేవాలయాల అభివృద్ధికి ఐక్యతా ఫౌండేషన్ సంపూర్ణ సహకారం అందిస్తుందని ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. సమాజంలో శాంతికి దోహదం చేసే భక్తిభావాలు, ఆధ్యాత్మికత పెంపుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఆయన కోరారు. కడ్తాల్ మండలం కాన్గుబావితాండలో నూతనంగా నిర్మించతలపెట్టిన తుల్జాభవాని మాత దేవాలయ నిర్మాణానికి ఐక్యతా ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయల విరాళాన్ని ఆదివారం ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ దేవాలయాలు ప్రజలలో ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. దేవాలయాల అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుం దని పేర్కొన్నారు. ప్రజలందరిపై తుల్జాభవాని మాతా ఆశీస్సులు ఉండాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు పాడి పంటలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నూతన దేవాలయ నిర్మాణానికి అడిగిన వెంటనే ఐక్యత ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయల విరాళం అందించి ఆలయ అభివృద్ధికి తోడ్పాటునిచ్చిన ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శి నేనావత్ బిక్య నాయక్, మాజీ ఉప సర్పంచ్ నేనావత్ పాండు నాయక్, నాయకులు, ఆలయకమిటి సభ్యులు కేతావత్ బిచ్యా నాయక్, ఎన్.నర్సింగ్, ఎన్. దేవుల ఫౌండేషన్ సభ్యులు తల్లోజు రఘు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
ఈ క్రింది ప్రదేశములలో వార్తలు సేకరించుటకు విలేకరులు కావలెను. వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, చొరవవున్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.
కావలసిన సెంటర్లు
మేడ్చల్ మండలం, మేడ్చల్ మున్సిపాలిటీ, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన నెంబర్
9652717123, 9948093110
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నేతలు

★ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు





బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 29): దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి ఓబిసి మోర్చ్ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ తో పాటు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు తోపాటు పలువురు నాయకులు విక్షించడం జరిగింది.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామం బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ తోపాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు తో కలిసి విక్షించారు. ఈ సందర్భంగా మోదీ అంతర్జాతీయ యోగా దినోత్సవ విశేషాలను దేశ ప్రజలతో పంచుకున్నారు. ప్రపంచ దేశాల్లో యోగా ప్రదర్శనలు జరిగాయని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ గిరిజన బిడ్డలు స్వయం సహాయక బృందంగా ఏర్పడి చిరుధాన్యాలతో బిస్కెట్లు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారని,వీరి విజయం దేశంలో ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని కొనియాడారని బిజెపి నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మా రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, దడిగ శంకర్, గూడెపు ఇంద్రసేన, బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగు రామ్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు లాలా సందీప్, రేసు నరసింహారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 29):యువకుడు అదృశ్యమైన సంఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, జల్ పల్లి మున్సిపాలిటీ, వాదియే ముస్తఫా, జమ్ జమ్ హోటల్ సమీపంలో ఉంటున్న ఫరానా బేగం కు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమె చిన్న కుమారుడు షేక్ అకేఫుద్దిన్ షరీఫ్(21) పనికి వెళ్లడం లేదని అతని తల్లి ఫరానా బేగం ఈనెల 19న అతనిని మందలించింది. అదే రోజు మధ్యాహ్నం 3:30 గంటలకు షరీఫ్ ఇంట్లో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇంటి నుండి వెళ్లిపోయాడు. అయితే ఇదే నెల 21న ఉదయం 8:30 గంటలకు షరీఫ్ తన తల్లికి ఫోన్ చేసి నేను పనికి వెళ్లడం లేదని, నన్ను తిడుతున్నారని, నేను ఎక్కడికైనా వెళ్ళిపోతానని చెప్పి ఫోన్ కట్ చేశాడు. దీంతో అతని తల్లి తన గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న బంధువుల వద్ద వెతికిన ప్రయోజనం లేకపోవడంతో పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

### జెల్దివిద్యాధర్ 'విహంగవీక్షణం' సమీక్షావ్యాసాలు ఆవిష్కరణ!

ముషీరాబాద్,మేజర్న్యూస్ :విమల సాహితీ సమితి ఆధ్వర్యంలో 1.'విహంగవీక్షణం' సమీక్షణం -డా.జెల్ది విద్యాధర్ సమీక్షావ్యాసాలు 2.'అనుదీపాలు' కవితాసంపుటి శివపురపు అనురాధ రచన -ఈ రెండు పుస్తకాల ఆవిష్కరణ సభ సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆవిష్కరణ జరిగాయి.సాహితీవేత్త బిక్కికృష్ణ సభాధ్యక్షత వహించారు. పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ ముఖ్యఅతిథిగా హాజరై పుస్తకాలను ఆవిష్కరించారు. డా.పి.విజయలక్ష్మి పండిట్, డా.రాధాకుసుమ, డా.మామిడాల శైలజ, తురుమెళ్ళ క ళ్యాణి,కవయిత్రి శైలజామిత్ర, వ్యాఖ్యాన కళాప్రవీణ పెద్దూరి వెంకటదాసు ,వర్ష కొండూరు,

# మీర్ పేట్ కార్పొరేషన్ అధికారులతో రివ్యూ సమావేశం... ఎమ్మెల్యే సబితా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 29): మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెల్ గూడలో గల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నందు వివిధ అంశాలపై అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన మాజీ మంత్రి నియోజకవర్గ శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి. మిగిలిపోయిన అభివృద్ధి పనులు, ప్యాచ్ వర్క్ లు, 100 రోజుల ప్రణాళిక, వచ్చే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్ జ్ఞానేశ్వర్, డీ ఈ వెంకన్న, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ నాగేందర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే 'మర్రి' పరామర్శ





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లోని వేర్వేరు ప్రాంతాల్లో మరణించిన మృతుల కుటుంబాలను ఆదివారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి (ఎంఆర్ఆర్) పరామర్శించా రు. ప్రేమ్ విజయనగర్ కాలనీ కి చెందిన మాజీ కౌన్సిలర్ వేముల వెంకటేష్ కుటుంబానికి చెందిన వేముల శ్రీనివాస్ కుమారుడు వేముల ప్రమోద్ కుమార్ కన్నుమూశారు. సమాచారం అందుకున్న మల్కాజిగిరి ఎమ్మె ల్యే రాజశేఖర్ రెడ్డి మృతుని నివాసానికి వెళ్లి వేముల ప్రమోద్ కుమార్ భౌతిక కాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించా రు. అదే విధంగా బీజెఆర్ నగర్ కు చెందిన జంగరాజు తండ్రి జంగా శామ్యూల్, శ్రీకాంత్ యాదవ్ మామ మల్లేష్ యాదవ్ ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి తన ప్రగాఢ సంతా పం తెలిపారు. నివాళులర్పించిన వారిలో బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశు రాం రెడ్డి, జేఏసీ వెంకన్న, మాజీ కార్పొరేటర్లు ఏకే మురుగేష్, జగదీష్ గౌడ్, మేకల రాము యాదవ్, బైరు అనిల్, నవీన్ యాదవ్, ఉపేం దర్, తులసీ సురేష్, ఫరీద్, వంశీ, శివగౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు పవన్ కుమార్ గౌడ్





సీతాఫలమండి, మేజర్ న్యూస్: తలసేమియా వ్యాధి బారిన పడ్డ చిన్నారుల సహాయార్థం అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన సికింద్రాబాద్ జోన్ ఆధ్వర్యంలో బౌద్ధనగర్ గాంధీ విగ్రహం వద్ద ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరంను, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల్ శ్రీనివాస్ గుప్తాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాతలకు సర్టిఫికేట్స్ అందజేశారు. కార్యక్రమం లో డాక్టర్ బాలు, నాగమళ్ళ సుధాకర్, ప్రభాకర్, కె. శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు శైలందర్, రవీందర్ సాగర్, బాబు రావు లు పాలొన్నారు.

## ఘనంగా 'విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్' వార్షికోత్సవం : డా.పి.విజయలక్ష్మి పండిట్



ముషీరాబాద్,మేజర్న్యూస్ : విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ (వీజీఎఫ్- వ్యవస్థాపకులు-డాక్టర్ పి.విజయలక్ష్మి పండిట్), భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గజల్ హిందీ అనువాద గ్రంథాలు ఆవిష్కరణ సభ సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. జాతీయ పురస్కారాల ప్రదానం, కవిసమ్మేళనం ఈ సందర్భంగా నిర్వ హించారు. డా.బిక్కికృష్ణ, యం. నరసింహప్ప(ముఖ్యఅతిథి),కంతంనేని రవిశంకర్,వైఎస్ఆర్శర్మ,మువ్వా శ్రీనివాసరావు,జెల్ది విద్యాధర్రావు,సురారం శంకర్, డీఎన్వి రామవర్మ,మిరియాల రాధాకృష్ణ,కాంతికృష్ణ,యలవర్తి ధనలక్ష్మి అతిథులుగా పాల్గొన్నారు.వీజీఎఫ్ జాతీయ జీవనసాఫల్యపురస్కార గ్రహీతలు -ప్రొ.డా.ఆలూరు సుభాష్బాబు, భగీరథ,డా.పి.సునందబాయి, వీజీఎఫ్ జాతీయ లిటరరీ పురస్కార గ్రహీతలు -డా.యం. యశోదాదేవి,విజయగోలి,రాచకొండ మల్లికార్జున్రావు, మారేపల్లి భువనేశ్వరి, వీజీఎఫ్ గజల్స్పురస్కార గ్రహీతలు-12మంది,గజల్స్ పుస్తకాలకు వీజీఎఫ్ జాతీయ పురస్కారాలు 9పుస్తకాలకు ప్రదానం చేసారు.గజల్ గాయకులకు వీజీఎఫ్ జాతీయ పురస్కారాలు10మందికి ప్రదానం చేసారు. 40కవులు,కవయిత్రులచే కవిసమ్మేళనం నిర్వహించారు.రాధాకుసుమ, పద్మశ్రీలత, శ్రీపేరి కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

# ఆలయ నిర్మాణం పుస్తకావిష్కరణ ..

▶▶ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారుడు వేంనరేందర్ రెడ్డి

▶▶ ఆలయ నిర్మాణ శిల్పులకు 'ఆలయ నిర్మాణం' పుస్తకం ఎంతో ఉపయోగకరం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : శిల్పాగమ శాస్త్రాలను అనుసరించి, ఆలయ నిర్మాణ పద్ధతులను, డిజైన్లతో సహా రచించిన 'ఆలయ నిర్మాణం' పుస్తకాన్ని ముఖ్యమంత్రి సలహాదారుడు, వేంనరేందర్ రెడ్డి . ఆదివారం నగరంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. భూ పరీక్ష నుంచి ప్రతిష్ట వరకు గల వివిధ నిర్మాణ దశలు, ఉపపీఠం నుంచి కలశం వరకు, గర్భాలయం నుంచి గోపురం వరకు వివరాలతో పాటు చిత్రాలను కూడా పొందుపరిచడం గొప్ప విషయం అన్నారు. ఈ పుస్తకం ఆలయ నిర్మాణ శిల్పులకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా రచయిత డా. పి. సుబ్రమణి, సంపాదకుడు డా. ఈమని శివనాగిరెడ్డిలను, ఈ పుస్తక ముద్రణకు ఆర్థిక సహాయాన్ని అందించిన ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఉప అధ్యక్షులు మొగళ్ల రాజిరెడ్డిని వేంనరేందర్ రెడ్డి అభినందించారు. ఈ పుస్తకం దేవాదాయ శాఖ, తిరుమల తిరుపతి దేవస్థానాలు, ఇంకా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆగమ శిల్పశాస్త్రాల్లోని విషయాలతో పాటు ఆలయ వివిధ భాగాలను ప్రమాణస్థితంగా వేసిన చిత్రాలు తెలుగు శిల్పులకు అందుబాటులోకి తేవాలని ఈ పుస్తకం ముద్రించినట్లు.మొగళ్ళ రాజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, శిల్పి బి. వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.